హైదరాబాద్ వార్త



# ప్రభుత్వ ఆస్పత్రుల అత్యవసర విభాగాల్లో అందుబాటులో ఉండని వైద్యులు

-ఉదయం పరీక్షిస్తే మరుసటి రోజువరకు నరకం చూడాల్సిందే -ప్రభుత్వ ఆస్పత్రులలో అరకొరగా వైద్యులు, నర్సులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వైద్యులు అంటేనే వారిని దేవుళ్ళలా భావిస్తారు. వారు అందించే వైద్యం వల్లే ఎంతటి రోగమైనా నయం చేసి పంపిస్తారని రోగులు ఎన్నో ఆశలతో ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తే ఇక్కడ వైద్యులు మాత్రం రోగులపై విసుక్కోవడం, కసురుకోవడం.. పరిపాటి. అత్యవసర పరిస్థితిలో కూడా సరైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంటుంది. ఈ సరిస్థితులు నగరంలోని ఉస్మానియా,గాంధీ లాంటి ప్రభుత్వ ఆస్పత్రులలో కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులపై ఎంతో నమ్మకంతో అత్యవసర పరిస్థితిలో ప్రాణాలు కాపాడుకోడానికి నగరంలోని ప్రధాన ఆస్పత్రులకు వస్తే వైద్యుల నిర్లక్ష్యం, మందుల కొరత కారణంగా ప్రభుత్వ వైద్యం అంటేనే జనాలు జంకుతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి కూడా రోగులు నగరంలోని గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రులకు ప్రాణాలు కాపాడుకోడానికి వస్తుంటారు. ముఖ్యంగా అత్యవసర సరిస్థితి వచ్చిందంటే ముందుగా గుర్తుకు వచ్చే ప్రభుత్వ ఆస్పత్రులు గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రులు. కాని ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యుల నిర్లక్ష్యం, సిబ్బంది వ్యవహారం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితిలో ఆస్పత్రికి వచ్చింది మొదలు వారికి కష్టాలు మొదలైనట్లే. రోగుల పరిస్థితి ఇలా ఉంటే రోగులతో పాటు వచ్చిన కుటుంబ సభ్యుల పరిస్థితి మరోలా ఉంటోంది. ఇలాంటి పరిస్థితిలో ఆస్పత్రికి ఒకసారి వచ్చారంటే మరోసారి రావడానికి జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి.




**అత్యవసర పరిస్థితిలో రోగుల అగచాట్లు...**

దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు అత్యవసర పరిస్థితిలో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు చేరుకోగానే అత్యవసర విభాగంలోకి తీసుకువెళ్లాలంటే రోగితో పాటు మరెవరు లోనికి వెళ్లకుండా సెక్యూరిటీ సిబ్బంది యమధూతల్లా అడ్డుకుంటుంటారని రోగులు ఆరోపిస్తున్నారు. రోగిని డాక్టర్లకు చూపించడంతో పాటు వారికి అవసరమైన ఓపీ టికెట్ తీసుకోడానికి వెలుపలికి రావాల్సి ఉంటుంది.ఒక్కసారి బయటికి వచ్చి ఓపీ తీసుకుంటే రోగితో వచ్చిన వారిని లోనికి వదలాలంటే సిబ్బంది నానా ఇబ్బందులు పెడుతుంటారు. కొన్నిసార్లు చేతులు తడిపితే తప్ప లోనికి వదిలే పరిస్థితి ఉండదు. రోగితో పాటు వచ్చిన వారు ఎంతటి వారైనా సరే అవమానాలకు గురికావాల్సిందే.

**వైద్యుల నిర్లక్ష్యం....**

అత్యవసర పరిస్థితిలో రోగులు అత్యవసర విభాగానికి వస్తే రోగులతో పాటు వచ్చిన వారిని క్యూలో నిలబడమంటారు. దూర ప్రాంతాల నుంచి తట్టుకోలేనంత బాధతో ఉన్న రోగులను కనీసం అత్యవసరంగా చూసేందుకు కూడా వైద్యులు కూర్చున్న చోటునుంచి లేవరు. రోగులు బాధలు తట్టుకోలేక అరుస్తూ ఉన్నా వైద్యులకు పట్టనట్లుగా వ్యవహరిస్తుంటారని రోగులు ఆరోపిస్తున్నారు. నొప్పి తట్టుకోలేక కొన్నిసార్లు రోగుల బంధువులు వైద్యులను ఎదురిస్తే కొత్త సమస్యలు తెచ్చుకున్నట్లే.

**అత్యవసర విభాగంలో అందుబాటులో ఉండని వైద్యులు....**

అత్యవసర విభాగంలో అడ్మిట్ అయిన రోగులకు వైద్యులు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అత్యవసర విభాగం అంటేనే రోగులకు ఏ సమయంలో ఎలాంటి సమస్యలు వస్తాయో తెలియని పరిస్థితులు ఉంటాయి. కాని గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులలో అత్యవసర విభాగంలో వైద్యులు ఒకసారి రౌడింగ్‌కు వచ్చారంటే మళ్లీ మరుసటి రోజు వరకు డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని రోగులు చెబుతున్నారు. అత్యవసర విభాగంలో 24గంటల పాటు వైద్యులు రగులకు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. ఉదయం సమయంలో వార్డులో రోగులను పరీక్షించిన తరువాత మళ్లీ మరుసటి రోజు వరకు అందుబాటులోకి రావడం లేదని అంటున్నారు. కేవలం నర్సులు మాత్రమే రోగులకు సేవలు అందించాల్సిందే తప్ప వైద్యులు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. రోగికి ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చినా నర్సులే దిక్కు. కొన్ని సందర్భాలలో రాత్రిపూట వైద్యులు ఉన్నప్పటికి వారు రోగులకు మాత్రం అందుబాటులోకి రావడం లేద. ఇతర విభాగాల్లో పని ఉందనో, లేదా మరో వార్డులోకి వెళ్లారనో నర్సులు చెప్పడం తప్ప డాక్టర్లు ఎక్కడ ఉన్నది వాళ్లకే తెలియాలి. రోగులకు సేవలు అందించాల్సిన నర్సులు సరిపడా లేకపోవడం వల్ల వారు కూడా అందరికి సరైన సేవలు అందిండంలో విఫలమవుతున్నారు. చాలాసార్లు రోగులను విసుక్కోవడం కూడా పరిపాటిగా మారింది. రోగులకు ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే మరుసటి రోజు వరకు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని మరుసటి రోజు వరకు ఎదురు చూడడం తప్ప ఎలాంటి వైద్య సేవలు అందుకోలేపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఒకసారి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులు మరోసారి రావాంటేనే జంకుతున్నారు.

ఎవరైనా పై అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినా వారినుంచి కూడా అసహనం, చిరాకు పడడం తప్ప ప్రయోజనం ఉండడం లేదని రోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇదీ ప్రభుత్వ ఆస్పత్రి... ప్రైవేట్ ఆస్పత్రి... ఇంతకంటే ఏం చేయమంటారు అని అధికారులు కూడా డాక్టర్లకు వత్తాసు పలుకుతున్నట్లు రోగులు చెబుతున్నారు.

# 'ఏటిఎం' నో క్యాష్

-ఎటిఎంలు పనిచేయవు, నగదు ఉండదు

-నిత్యం సాంకేతిక లోపాలు

-ఎటిఎంల వద్ద కనిపించని భద్రతా సిబ్బంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

నగరంలో బ్యాంకింగ్ రంగానికి చెందిన ఏటీఎంల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఒక వేళ ఉన్నా కూడా ఆ ప్రాంతంలో ఎటువంటి భద్రతా ప్రమాణాలు లేకపోవడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. హైదరాబాద్ నగరంలో చాలా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఏటీఎంల వద్ద కనీస భద్రత సదుపాయాలు కరువయ్యాయి. సెక్యూరిటీ గార్డులను నియమించాల్సిన బ్యాంకింగ్ యాజమాన్యాలు గాలికి వదిలేశాయి. మరికొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, అలారం వంటి వ్యవస్థలు సరిగా పనిచేయకపోవడంతో నగరంలో ఏటీఎం చోరీలు నిత్యకృత్యంగా మారాయి. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగానికి చెందిన బ్యాంకులకు చెందిన దాదాపు 3వేలకుపైగా ఏటీఎంలు నగర వ్యాప్తంగా ఉన్నాయి. వీటిలో సగానికిపైగా ఎప్పుడూ ఏదో ఒక సమస్యతో ఖాతాదారులకు నిరుపయోగంగా ఉంటున్నాయి. చాలా ఏటీఎంలలో ఆయా బ్యాంకులు సమయానికి డబ్బు నింపకపోగా మరికొన్నింటిలో నిత్యం సాంకేతిక లోపాలు తలెత్తుతూనే ఉన్నాయి. సమయానికి పరిష్కరించకపోవడంతో అత్యవసరంగా డబ్బు కావాల్సినప్పుడు ఖాతాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆన్‌లైన్ చెల్లింపులు ప్రస్తుతం విపరీతంగా పెరగడంతో అత్యవసరంగా డబ్బు కావాల్సి వచ్చినప్పుడు ఖాతాదారులు ఏటీఎంలను ఆశ్రయించక తప్పడం లేదు. తీరా ఏటీఎంల వద్దకు వెళ్లాక 'నో క్యాష్' బోర్డులు కనబడి నిరాశగా వెనుదిరగాల్సి వస్తుంది. కొద్ది రోజులుగా నగరంలోని చాలా ఏటీఎంల పరిస్థితి ఇదే విధంగా ఉంది. మరోవైపు ఈ మధ్యకాలంలో బ్యాంకులు విధించిన పరిమితులతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎంల నుంచి నగదు తీసుకోవడానికి బ్యాంకులు కొన్ని పరిమితులు విధించాయి. ఖాతాదారుని సొంత బ్యాంకు ఏటీఎం నుంచి నెలకు 5సార్లు ఉచితంగా ఆర్థిక లావాదేవీలు వినియోగించుకోవచ్చు. ఇంకా అదనంగా ఆర్థిక లావాదేవీలు చేయాలనుకుంటే ప్రతీ లావాదేవీలపై రూ.20లు, మరియూ జిఎస్‌టీ వసూలు చేస్తారు. ఇతర బ్యాంకు ఏటీఎంల నుంచి 4 పార్లు ఉచితంగా ఆర్థిక లావాదేవీలు జరపడానికి వీలుంటుంది.ఇక్కడ కూడా అదనంగా ఏటీఎం సేవలను వినియోగించుకుంటే రూ.20లు, జిఎస్‌టీ చెల్లించాల్సి వస్తోందని ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. తమ ఖాతా ఉన్న బ్యాంకు ఏటీఎంలో డబ్బు లేకపోవడమమో... సాంకేతిక సమస్య తలెత్తడమో జరిగితే ఖాతాదారులు ఇతర ఏటీఎంలకు పరుగులు తీయాల్సి వస్తోంది.దీంతో తమకు అదనపు బారం పెరుగుతోందని పలువురు పేర్కొంటున్నారు. నెలలో 4సార్లు మించి ఇలాంటి పరిస్థితి రావడంతో నగదు తీసుకున్న ప్రతి సారి రూ.20లు, జీఎస్టీ అదనంగా చెల్లించాల్సి వస్తోందని ఖాతాదారులు అంటున్నారు. ఇలా ఛార్జీలు వసూలు చేస్తూ ఏటీఎంలను సరిగా నిర్వహించకపోవడంతో బ్యాంకుల యాజమాన్యాలపై ఖాతాదారులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉప్పల్ సర్కిల్‌లో 'కీ' లేని అధికారి...నామమాత్రంగా విధులు

-నిలిచిపోయిన జనన, మరణ పత్రాల జారీ -ప్రజలకు తప్పని ఇబ్బందులు

**ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కొందరు ఉన్నతాధికారుల నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారుతున్నాయి. గతంలో పనిచేసిన అధికారి స్థానంలో కొత్త అధికారిని నియమించిన తర్వాత వారికి బాధ్యతలు అప్పగించడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో సామాన్యులకు తిప్పలు తప్పడం లేదు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య విభాగంలో పనిచేసే ఒక అధికారిని బదిలీ చేసి నెల రోజులు గడిచింది. అయితే ఆమె స్థానంలో కొత్త అధికారిని నియమించిన అధికారులు అతనికి ( కీ) ఉద్యోగపరంగా నిర్వహించే అధికారిక ఐడి ఇవ్వకపోవడంతో జనన, మరణ పత్రాల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటి మెడికల్ ఆఫీసర్‌గా డా.మైత్రేయి బాధ్యతలు నిర్వహించింది. కాప్రా, ఉప్పల్ సర్కిల్‌కు కలిపి ఒక్కరే అధికారి ఉండడంతో నెలల పాటు ఉదయం ఒక చోట, సాయంత్రం మరో చోట విధులు నిర్వహించారు. అయితే గత కొద్ది రోజులు క్రితం ఉప్పల్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ మైత్రేయిని స్వంత విభాగానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో డా. రంజిత్‌కు బాధ్యతలు అప్పగించారు. అయితే బదిలీ ఉత్తర్వ్యులు జారీ చేసి ఇప్పటికి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు సదరు అధికారికి కీ ఇవ్వలేదు. దీంతో ఆయన కేవలం పారిశుధ్య నిర్వహణ పనులు చూసుకుని వెళ్లిపోతున్నారు. అయితే సర్కిల్ పరిధిలో జనన, మరణ ధృవపత్రాలు వందల సంఖ్యలో పెండింగ్ పడిపోయాయి. ప్రతి నెల సుమారు 100 వరకు జనన, మరణ పత్రాలు జారీ చేస్తారని, ఇప్పటి వరకు సుమారు 400 వరకు పత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని సిబ్బంది వాపోతున్నారు. ఆయా ధృవపత్రాల కోసం ప్రజలు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని వేచి ఉంటున్నారు. నెలలు గడుస్తున్నా పత్రాలు జారీ చేయకపోవడంతో కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. తాము విదేశాలకు వెళ్లిది ఉందని కొందరు, ఇతర అవసరాల కోసం మరికొందరు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా హెడ్ ఆఫీసు నుంచి కీ రావాల్సి ఉందని, తాము ఏమి చేయలేమని చేతులు ఎత్తివేస్తున్నారు.




ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ( ఫైల్ ఫోటో )

**ఉన్నతాధికారులు కీ ఇవ్వడం లేదు : డా.రంజిత్**

ఉప్పల్ సర్కిల్‌లో జనన, మరణ పత్రాల కోసం తనకు హెడ్ఆఫీసు నుంచి కీ రాలేదని, చాలా మంది ఫోన్లు చేసి అడుగుతున్నారని ఉప్పల్‌కు బదిలీపై కొత్తగా వచ్చిన డా.రంజిత్ పేర్కొన్నారు. కీ లేకుండా ఎవరికి ధృవపత్రాలు ఇవ్వడం కుదరదని, తాను కూడా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ధృవపత్రాల జారీతోపాటు, పారిశుధ్య విభాగంలో జరిగే పనుల విషయంలో డబ్బుల పంపకాల కోసమే కింది స్థాయి అధికారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. గ్రేటర్ ప్రధాన కార్యాలయం ఉండే చీఫ్ మెడికల్ ఆఫీసర్ చేతుల్లోనే ఈ తతంగం నడుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చర్లపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

-కెమికల్ కంపెనీలో ఎగిసిపడిన మంటలు

-భయాందోళనలో పరిసర ప్రాంతాల ప్రజలు

**కుషాయిగూడ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ;** చర్లపల్లి పారిశ్రామిక వాడలో నిఫేస్ 1 లోని సర్వోదయం కెమికల్స్ భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ పేలుళ్ల పొగతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ కమ్ముకుంది. గతంలో సుగుణ కెమికల్స్ గా ఉన్న రసాయన కంపెనీ సర్వోదయ రసాయన కంపెనీగా లక్ష్మణరావు యజమానికి చెందిన ఈ కంపెనీ సర్వోదయ కెమికల్ కంపెనీ మంగళవారం మూసివేసి ఉన్న కారణంగా భారీ అగ్నిప్రమాదం జరిగినప్పటికీ ప్రాణ నష్టం సుమారు సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో శేషసాయి రసాయన పరిశ్రమలో కెమికల్ డ్రమ్ములు పేలి మంటలు అంటుకున్నాయి. ఈ కంపెనీలో చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాదం పక్కనే గల కంపెనీ కోడలు సైతం మంటలు ఎగిసిపడడంతో స్థానిక కంపెనీ యజమానులు సైతం భయభ్రాంతులకు షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని కుషాయిగూడ ఏసీపీ మహేష్ గౌడ్ చర్లపల్లి ఇన్స్పెక్టర్ బోరోజు రవికుమార్ లు పేర్కొన్నారు. ఇంత ప్రమాదం జరిగినప్పటికీ కంపెనీ యజమాని అక్కడికి రాకపోవడం శోచనీయం.వరుసగా రసాయనాలు నిల్వ చేసిన డ్రమ్ములు పేలుతుండటంతో ఇక్కడి పరిసర ప్రాంతాల్లో నల్లటి పొగ వ్యాపిస్తోంది. మంటల తీవ్రత అధికమై చుట్టుపక్కల ఉన్నకంపెనీతో సహా ఇతర పరిశ్రమలకు వ్యాపిస్తున్నాయి.రసాయనాల ఘాటుతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు శ్రమిస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలాల్సి ఉంది . విషయం తెలుసుకున్న ఏసిపి మహేష్, సిఐ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీస్తున్నారు.



సర్వోదయ కెమికల్ కంపెనీలో మంటలు చెలరేగుతున్న దృశ్యం...



అగ్ని ప్రమాదం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు..

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**దుండిగల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ పురపాలిక సంఘం పరిధి మహేశ్వరంకు చెందిన దండుగుల మహేశ్(28) కవిత దంపతులు. మహేష్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా కవిత రోజువారీ పనులకు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈక్రమంలో మంగళవారం భౌరంపేట పరిధి డిఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని ఖాళీ ప్రదేశంలో చెట్టుకు యువకుడు ఉరివేసుకొని ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుడు మహేశ్వరంకు చెందిన మహేశ్ గుర్తించి కుటుంబసభ్యులకు తెలియజేశారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ఇటీవల ఆటో దొంగతనం కేసులో తన భర్తను బొల్లారం పోలీసులు పిలిచారని, దొంగతనం కేసు లేదా ఇతర కారణల వల్ల తన భర్త మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని మృతుడి భార్య తన ఫిర్యాదులో పేర్కోంది.

## రథసప్తమి సందర్భంగా కన్నుపండువగా రథోత్సవం

-శ్రీవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు



టిటిడి రథోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, భక్తులు

**సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రథసప్తమిని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మంగళవారం పురవీధుల్లో రథోత్సవం కార్యక్రమం ఘనంగా పెద్ద ఎత్తున జరిగింది. రథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు కన్నుల పండవగా జరిగింది. ఈ రథోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించి, స్వయంగా రథాన్ని లాగారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన రథోత్సవం ఊరేగింపు పలు పురవీధుల్లో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగింది. రథాన్ని లాగడానికి భక్తులు పోటి పడ్డారు. ఊరేగింపు 8 గంటల వరకు కొనసాగింది. శ్రీవారికి అడుగడుగన భక్తులు స్వాగతం పలికి దర్శించుకున్నారు. గోవింద నామాలతో పురవీధులు దద్దరిల్లాయి. అనంతరం మంత్రి పొన్నం, భక్తులు దేవాలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల వితరణతోపాటు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఈఓ రమేష్, ఉద్యోగులు శ్రీనివాసప్రభు, మణికంఠ, నీరజా, లక్ష్మీపతి, టిటిడి ధర్మ ప్రచార పరిషత్ డిఈఓ సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ హరినాథ్, శ్రీవారి సేవకులు తదితరులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

## మల్లన్న నామస్మరణతో మారుమోగిన మంచిరేవుల



**నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గండిపేట మండలంలోని మంచిరేవుల గ్రామం మంగళవారం మల్లన్న జాతర వేడుకలతో మారుమ్రోగిపోయింది. మంగళ వాయిద్యాలు, వందలాది మంది భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య సాంప్రదాయ బద్ధంగా మల్లన్న జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తజనులు మల్లన్నను దర్శించుకొని పరవశించిపోయారు. ఈ జాతరకు రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోట వేణుగౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా మారి, భక్తుల ఇబ్బందులను దూరం చేస్తుండడంతో ఏటేటా మంచిరేవుల మల్లన్న స్వామికి భక్తజనం పెరుగుతూనే ఉన్నారని వివరించారు. ప్రతీ ఏటా మంచిరేవుల గొల్ల,కురుమలు మల్లన్న జాతర వేడుకలను వైభవంగా జరుపుకుంటారని, ఈ సారి ఆ మహిమాన్విత మల్లన్న జాతర వేడుకల్లో మాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పండగలు, వేడుకలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు క్యాతం దశరథ్ యాదవ్, లంకల పాపిరెడ్డి, పొన్న రమేష్, ఓంప్రకాశ్‌రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్‌ల కోసమే ఎక్కువ సమయం

- సిపి సివి ఆనంద్..

**పంజగుట్ట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆకర్షణ సతీశ్ ఏర్పాటు చేసిన లైబ్రరీని డైరెక్టర్ నగరి బీరప్పతో కలిసి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. రోజురోజుకీ పుస్తకాలు న్యూస్ పేపర్ చదివే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, ఖాళీ సమయం దొరికితే కొంతమంది స్మార్ట్ ఫోన్‌ల కోసమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆకర్షణ సతీశ్.. తాను చదువుతూనే అందర్నీ చదివించేలా ఆసుపత్రుల్లో లైబ్రరీలను ఏర్పాటు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఎవరి వద్ద అయినా పుస్తకాలు ఉంటే ఈ విద్యార్థినికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ లీజా రాజశేఖర్, అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌లు లక్ష్మీ భాస్కర్, కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## శాసనసభ బిఆర్ఎస్ పార్టీ విప్‌గా కెపి వివేకానంద్

**జీడిమెట్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ శాసనసభ టిఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను నిర్ణయించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించడంతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ కు అందజేశారు. శాసనమండలి విప్‌గా మాజీ మంత్రి ఆ పార్టీ సత్యవతి రాథోడ్ పేరును ఆ పార్టీ నిర్ణయించింది. కుత్బుల్లాపూర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన కె.వివేకానందకు టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ జీహెచ్ఎంసీ కమీషనర్ విడుదల చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 146 వార్డు సభ్యులకు, 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యుల కోసం జరిగే ఈ పోలింగ్ ఫిబ్రవరి 21వ తేదీ మధ్యాహ్నం 3గంటల తర్వాత నిర్వహిస్తారని, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 25వ తేదీన జరుగుతుందని, పోలింగ్ ఫలితాలు మర్నాడు ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వెల్లడిస్తారని తెలిపారు. నామినేషన్లు జీహెచ్ఎంసీ కార్యదర్శి ముందు ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఆదివారం మినహా మిగతా రోజుల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలు చేయవచ్చునని, నామినేషన్లు దాఖలు చేసే స్థలం కార్యదర్శి కార్యాలయం, జీహెచ్ఎంసీ మొదటి అంతస్థు, ప్రధాన కార్యాలయం జీహెచ్ఎంసీ, ట్యాంక్‌బండ్‌రోడ్, హైదరాబాద్ అని పేర్కొన్నారు. స్వీకరించిన నామినేషన్ల జాబితా ప్రచురణ తేదీ ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాత ఉంటుందని, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణ తేదీ కమీషనర్, జీహెచ్ఎంసీ ద్వారా నామినేషన్లను పరిశీలనకు స్వీకరించే తేదీ ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటల నుండి ఉంటుందని, నామినేషన్లు ఉపసంహరించుకునే తేదీ ఈనెల 18 వ తేదీ ఉండగా, పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ పోలింగ్ రోజు అనగా 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల ముందు ఉంటుందని వివరించారు.

## పోక్సోకేసులో నిందితుడికి మూడేళ్ల జైలు, జరిమానా

**వనస్థలిపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** అరబిక్ భాష నేర్పిస్తూ బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో చట్టం ప్రకారం 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విదిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మంగళవారం తీర్పును వెలువరించారు. వివరాలు... వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన విషయంలో 2019లో నిందితుడు మొహమ్మద్ షాహబాజ్(36)పై 669/2019 కేసు నమోదు అయ్యింది. ఇన్నిరోజులుగా కేసులో వాదోపవాదాలు జరగ్గా... నిందితుడిపై అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5వేల రూపాయల జరిమానా విధించారు. బాధిత బాలికకు లక్ష రూపాయల పరిహారం అందించాలని నిందితుడిని ఆదేశించారు. కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సునీత వాదనలు వినిపించారు.

## త్వరలో అంబర్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం

### -దూసరి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం,గత రాష్ట్ర ప్రభుత్వంలో అంబర్‌పేటలో కొత్త ఫ్లైఓవర్ రావడం సంతోషకరమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. త్వరలో పనులన్నీ పూర్తయి త్వరలో ఫ్లైఓవర్ ప్రారంభం కాబోతుందని అన్నారు. మంగళవారం అంబర్‌పేట చేనెంబర్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభానికి ముందే సబ్ రోడ్లను పూర్తి చేయాలని కోరారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సబ్ రోడ్లను అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గోల్నాక డివిజన్ ఖాద్రి బాగ్ ముస్లిమ్స్ స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత రాష్ట్ర రోడ్ల భవనాల అధికారి ఈఈ ధర్మారెడ్డితో, జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడినట్టు ఆయన తెలిపారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలో ముస్లిమ్స్ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## తప్పుల తడకగా కులగణన నివేదిక

### -తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఆరోపణ

**సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణణ నివేదిక తప్పుల తడకగా ఉందని, బిసిలను రాజకీయంగా అణగదొక్కడానికి కుట్రలో భాగమేనని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ఆరోపించారు. ఈడబ్లూ ్యఎస్ రిజర్వేషన్‌లు కాపాడుకునేందుకే అగ్రవర్ణాల జనాభాని పెంచి చూపించారని, 2011 తెలంగాణ జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు ఉండగా దానిలో బిసి జనాభా ఒక కోటి 84 లక్షలు చూపించారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదికలో బిసి జనాభా తగ్గించి ఒక కోటి 64 లక్షకు చూపారని ఆయన ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల జనాభా పెరగాల్సి ందిపోయి తగ్గించి చూపడం రాజకీయ కుట్రలో భాగమేనని, 2011లో ఓసిల జనాభా 10 శాతంలోపే ఉండగా ప్రస్తుతం 15.79 శాతానికి పెరిగనట్లు చూపించారని, ఓసిల జనాభ పెరగడం, బిసి జనాభా తగ్గడం ఏమిటి ? అని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్ ్తత సర్వేను పునఃసమీక్షించి నిజమైన గణాంకాలను వెల్లడించాలని, బిసిల రిజర్వేషన్‌లన 42 శాతంకు పెంచి, విద్యా, ఉద్యోగ రంగాలలో 52 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిసిలు తిరగబడతారని, ప్రభుత్వాని ్న స్తంభింపజేస్తారని ఆయన హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలు పేదవాడికి అందేలా చూస్తాం



బోరబండ వార్డు కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా చూస్తామని గ్రేటర్ మాజీ ఉపమేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం బోరబండ వార్డు కార్యాలయంలో ప్రజాపాలన సేవాకేంద్రం (ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీల స్వీకరణ)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బోరబండ డివిజన్‌లోని పలు బస్తీలకు చెందిన లబ్ధిదారుల వారి అప్లికేషన్లను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అర్హులైన పేదవాడికి పథకాలు తప్పని సరిగా అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, ఈఈ రాజ్‌కుమార్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

**బేగంపేట ఫిబ్రవరి 4,ప్రభాతవార్త**

జంట నగరాలకు చెందిన మున్నూరు కాపు విద్యార్థినీ,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు సికింద్రాబాద్ కాపు సంఘం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు హెచ్ కిషన్ తెలియజేసారు. ఇంటర్మీడియట్ ,డిగ్రీ,పాలిటెక్నిక్ ,మెడిసిన్ ,ఇంజనీరింగ్,లా ,అగ్రికల్చర్ ,ఎంబీఏ,ఎంసీఏ,ఫార్మసీ,యానిమల్ హస్బెండరీ తదితర విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ స్కాలర్ షిప్‌లకు అర్హులని తెలిపారు.దరఖాస్తుదారులు గడచిన పరీక్షల్లో 75శాతం కంటే అధికంగా మార్కులు సాధించి ఉండాలని,తల్లి దండ్రులను కోల్పోయిన,ఆర్థికంగా వెనుక బడిన వికాలాంగులకు ప్రాధ్యన్యత ఇస్తామన్నారు.ఈ నెల 5నుంచి దరఖాస్తులను ఎంజీ రోడ్డు చర్మాస్ పక్కన ఉండే సికింద్రాబాద్ కాపు సంఘం కార్యాలయంలో పొందవచ్చుని,పూర్తి చేసిన దరఖాస్తులు 25వతేదీ లోపు అందించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు కుల ధృవీకరణ, బోనఫైడ్ ,ఆదాయ ధృవీకరణ,మార్కుల మెమో,అడ్రస్ ప్రూఫ్‌లు అందించాలని మరిన్ని వివరాలకు అఫీసు ఇంచార్జి పట్టెం సుదర్శన్ రావు ను సంప్రదించాలని సూచించారు.

## చిన్ననాటి నుండే పిల్లల్లో కళాతృష్ణ పెంచాలి



గురువులను సత్కరిస్తున్న రామదాసు తేజావత్, నవీన్, రామకృష్ణ, చంద్రమౌళి, హంసవేణి తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పిల్లల తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తమ పిల్లలకు కళాతృష్ణ కల్పించడమే కాకుండా వారికే కళపై ఆసక్తి ఉందో దానిని నేర్పించాల్సిన అవసరముందని పోలీసు ఉన్నతాధికారి రామదాసు తేజావత్ అన్నారు. నిర్వాహక సంస్థల తమవంతు బాధ్యతగా కళలను, కళాకారులను అద్భుత జాతీయ వేదిక రవీంద్రభారతిని అందించి ప్రోత్సహించడం హర్షదాయకమని సంస్థల కళాసేవలను కొనియాడారు. అంజలి నాట్యాలయం, హంసాంజలి చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆయా సంస్థల 13వ, 2వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కనువిందుగా క్లాసికల్, సెమీ క్లాసికల్ విభాగాల్లో నిర్వహించిన భరతనాట్యం తదితర శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు జనరంజకంగా సభికులను రంజింపజేశాయి. ఈ వేడుకల్లో రామదాసు తేజావత్‌తోపాటు అతిథులుగా పాల్గొన్న నవీన్ యాదవ్, పాలడుగు రామకృష్ణ, చంద్రమౌళి, నాట్యగురు హంసవేణి తదితరులు పలువురు నాట్యగురువులను ఘనంగా సత్కరించి ఈనాటి నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు ఎంతగానో అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

## బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 44 శాతంకు రిజర్వేషన్‌లు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజిఆర్ నారగోని

**సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** బిసిల జనాభా లెక్కలు వచ్చిన నేపథ్యంలో విద్యా, ఉద్యోగ రంగాలలో బిసిలకు 25 శాతం నుంచి 44 శాతంకు పెంచుతూ ప్రభుత్వం తక్షణమే జివో జారీ చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి జివో జారీ చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారగోని మాట్లాడుతూ రిజర్వేషన్‌ల పెంపుపై ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపితే ఉపయోగం లేదని, ఇవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనివేనని, ఈ రెండు అంశాలపై అసెంబ్లీలో చర్ ్చించి జివో జారీ చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన ఆరు మంత్రి శాఖలను బిసిలకే కేటాయించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు 70 శాతంకు పైగాఉన్న బిసి, మహిళా, మైనార్టిలకు ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్లను వారి జనాభ ప్రకారం కేటాయించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, పార్టీల రిజిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం వారికి ప్రాతినిధ్యం కల్పించాలని చెపుతున్నదని, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తాము రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫ్రంట్ నేతలు కె.బి.శ్రీధర్, జెఎల్ అశ్వీరాదం, మీనగా గోపి, కుదుపుడి మహేశ్వర్‌రావు, నర్సయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలకు అడ్డగా మారిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్

**ప్రభుత్వ భూములను కాపాడడానికి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలి : బిజెపి**



డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్‌కి వినతి పత్రం సమర్పిస్తున్న భాజపా శ్రేణులు

**నిజాంపేట్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాల కోసం వినియోగించాలని బాచుపల్లి మండల డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్‌కి మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులైన బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో గల ప్రభుత్వ భూములు ఆక్రమించి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరుపుతూ ఇళ్లను నిర్మిస్తూ ఉన్నారని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోగా ఆ ఇండ్లకు ఇంటి నెంబర్స్, ఎలక్ట్రిసిటీ మీటర్స్ కూడా జారీ చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొత్తగా ప్రభుత్వ భూములలో ఏర్పడుతున్న కాలనీలకు రోడ్ల నిర్మాణాలు కూడా చేయడం చూస్తూ ఉంటే అక్రమ నిర్మాణాలను ఎలా ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుందని, భారతీయ జనతా పార్టీ పేదవారి ఇండ్లకు వ్యతిరేకం కాదని కానీ బడుగు బలహీన వర్గాలను అడ్డుపెట్టుకొని ఒక్కొక్క ఇంటికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు 5 నుండి 20 లక్షలు వసూలు చేస్తూ ప్రభుత్వ భూములలో ఇల్లు కట్టుకోవడానికి వారి మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. వారి అండదండలతో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలనేవి పెద్ద ఎత్తున పెరుగుతూ రాత్రికి రాత్రి నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే సర్వేనెంబర్ 186 పక్కన వెలిసినటువంటి స్ప్రింగ్ వ్యాలీ, హిల్ కౌంటీలలో ప్రవేట్ సర్వే నెంబర్ను చూపిస్తూ ప్రభుత్వ భూమి అయిన 186లో అక్రమ విల్లాలు వెలిశాయన్నారు. సర్వే నెంబర్ 191 లో రాత్రికి రాత్రి ఇండ్లు వెలుస్తున్నాయని, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇతర సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూములను నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు నిజాంపేట మున్సిపల్ ఏర్పాటు చేసిన తర్వాత ఏ విధంగా ఉన్నాయో శాటిలైట్ సర్వే చేసి వాటి పైన సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడడానికి ల్యాండ్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ జరపాలని లేనియెడల న్యాయ పోరాటం చేయడానికి బిజెపి సిద్ధంగా ఉందని, ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు దాసి నాగరాజు, గజ్జల సంతోష్ కుమార్, సుమన్ రావు ,పద్మ ప్రసాద్, శేషారావు, విజయలక్ష్మి, సుబ్బారావు, సచిన్, వెంకటేష్ ముదిరాజ్, రాజేష్, నారాయణమూర్తి, శివ, రిపన్ కాశి, శివ, ప్రసాద్, భూపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, సురేష్, చరణ్, అవినాష్, జనార్ధన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు కలగకుండ అన్ని ఏర్పాట్లు

### -సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు

**చార్మినార్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో వేసవి కాలం సందర్భంగా వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్నిఏర్పాట్లు చేశామని సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి అన్నారు.వేసవి కాలంతో పాటు వచ్చే నెలలో రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా పాతబస్తీ మీరాలం విద్యుత్ సబ్ స్టేషన్‌ను సోమవారం బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి, చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్‌తో కలిసిపరిశీలించారు.రంజాన్ మాసంతో పాటు వేసవి కాలంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్ఈ సోమిరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.కాగా విద్యుత్ సరఫరాలో సమస్యలు కలగకుండ హైదర్‌గూడ,మీరాలం,అత్తాపూర్‌తో పాటు పలు ఫీడర్లను రెండు భాగాలుగా విభజించి అదనంగా లైన్లు వేస్తున్నారు.పలు చోట్ల ఇంటర్ లింక్ కూడ చేస్తున్నారు. ఫీడర్ల విభజన పనులు చురుకుగా జరుగుతన్నాయి.ఈ కార్యక్రమంలో చార్మినార్ డిఇ ఎం.శ్రీ ధర్,చార్మినార్ సిబిడి ఎడిఈ మహ్మద్ అక్బర్‌తో పాటు పలువురు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కాటేదాన్‌లోని బిజెపి కార్యాలయం ఆవరణలో మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్ర పటానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడితో పాటు బిజెపి నాయకులు,.కార్యకర్తలు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ (2025-26) మధ్య తరగతి ప్రజలు, రైతు సంక్షేమానికి అభివృద్ధికి బాటలు వేస్తుండటంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసే బడ్జెట్ అని తెలిపారు.చిన్న పరిశ్రమలకు అప్పన్న హస్తాన్ని అందించిన బడ్జెట్ అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్, బిజెపి నాయకులు జోగి,రవి,రావుల భాస్కర్, పి.మల్లేష్ యాదవ్,ఎన్.జగన్,నంతుగౌడ్,టి.చిన్న,మురళీధర్ రెడ్డి,వెకంట రమణ,వి.లక్ష్మీ,అంజమ్మ,ఎ.శంకర్ రెడ్డి,వి.శ్రీనివాస్,గోపాల్ నాయక్,ప్రభాకర్,సురేష్,శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన సర్వే అంతా బూటకమే

### -టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సమగ్ర కులగణన సర్వే అంతా బూటకమేనని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయిబాబా ఆరోపించారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కేసీఆర్ నిర్వహించిన సర్వేలో 52శాతం ఉన్న బీసీలను రేవంత్‌రెడ్డి చేయించిన సమగ్ర కులగణన సర్వేలో 42శాతం ఉన్నట్లు చూపించటం చూస్తూ ఉంటే ఈ సర్వే ఎంత తప్పుల తడకగా నిర్వహించారో అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి వైఖరి మార్చుకోకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. అగ్రవర్ణాల చేతిలో అధికారం ఉంచుకోవడానికి ఆడుతున్న నాటకం ఈ సమగ్ర సర్వే అని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తాను కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుచేయలేక, ఈ బూటకపు సర్వే పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లె ల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, బి.రాజు పాల్గొన్నారు.

## ప్రజాఏక్తా పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**గోషామహల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త:** ప్రజా ఎక్తా పార్టీ బలోపేతం తమ శక్తి వంచనలేకుండా కృషి చేస్తామని నూతనంగా సాంస్కృతిక శాఖ విభాగం,మహిళా విభాగం అధ్యక్షులుగా నియమితులైన ప్రశాంత్ యర్రంశెట్టి, అంకిరాయ్‌లను పేర్కొన్నారు.ఈమేరకు వారికి గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ నమ్మకం ఉంచి ప్రజా ఏక్తాపార్టీ విభాగాల్లో నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ అధ్యక్ష,కార్యదర్శులకు సన్మానం

**గన్‌ఫౌండ్రి,ఫిబ్రవరి 4ప్రభాతవార్త:**

హైదరాబాద్ జిల్లా తెలంగాణ నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగావిక్రమ్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా కుర్రాడి శ్రీనివాస్‌లను నూతనంగా నియమితులయ్యారు. వారిని కేంద్ర సంఘంఅధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ సమక్షంలో నియమించారు.ఈసందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలను టిఎన్‌జిఓ ఇఎన్‌టి ఆసుపత్రి విభాగం అధ్యక్షులు తూమ్ముకుంటరాజు,సభ్యులు స్రవంతి నిహారికలు శాలువ కప్పి సన్మానించారు.కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్ రాజ్‌కుమార్,మాజీ కార్యదర్శి ప్రభాకర్ టిఎన్‌జిఓ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీఆర్ ఆస్పత్రిలో కంటోన్మెంట్ సిఈఓ తనిఖీలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్తః**

ఎట్టకేలకు బోర్డు అధికారులు అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఆసుపత్రులపై చర్యలకు ఉపక్రమించారు. బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ లేఖతో ఏకంగా సీఈఓ ఆధ్వర్యంలో తనిఖీలకు శ్రీకారం చుట్టారు. బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ చీఫ్ ప్లానర్ ఫణికుమార్‌తో కలిసి మంగళవారం బోయిన్‌పల్లిలోని వీఆర్ ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రికి సంబంధించిన అనుమతి పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్సు సహా ట్యాక్స్ వివరాలు సమర్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం నాటికి సంబంధిత పత్రాలను బోర్డు కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరి, అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టారు. తాజాగా బోర్డు అధికారులు సైతం ఆసుపత్రిపై దాడులు నిర్వహించారు. వీఆర్ ఆసుపత్రికి సంబంధించి తగిన అనుమతి లేవని తేలితే చర్యలు తీసుకుంటామని సీఈఓ మధుకర్ నాయక్ వెల్లడించారు. వీఆర్ ఆసుపత్రి అక్రమాలపై బోర్డు అధికారుల దాడులతో కంటోన్మెంట్ వ్యాప్తంగా అనుమతుల్లేకుండా కొనసాగుతున్న పలు ఆసుపత్రులు నిర్వాహకుల్లో వణుకు మొదలైంది. ఈ పాటికే బోర్డు అధికారులు చేపట్టిన అంతర్గత తనిఖీల్లో పదుల సంఖ్యలో అక్రమ ఆసుపత్రులు ఉన్నట్లు సమాచారం. త్వరలో ఆయా ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానర్ ఫణికుమార్,ఏఈ జిష్ణులు పాల్గొన్నారు.

**ప్రాణాలతో చెలగాటాన్ని సహించం**

**: రామకృష్ణ, బోర్డు సభ్యుడు**

ప్రజారోగ్యానికి భరోసా కల్పించాల్సిన ఆసుపత్రులే ప్రమాదకరంగా మారితే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించం. వీఆర్ ఆసుపత్రిలో ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో, కమిటీ వేయాల్సిందిగా బోర్డు సీఈఓకు లేఖ రాశా. తదనుగుణంగానే చర్యలు మొదలయ్యాయి. వీఆర్ ఆసుపత్రితో పాటు కంటోన్మెంట్ వ్యాప్తంగా ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తాం. లోపభూయిష్టంగా ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఇస్తాం. లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవు.

## బిసి కులగణన సర్వే రిపోర్టు బూటకం : అయిలి వెంకన్నగౌడ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 4ప్రభాతవార్తః**

రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ అన్నారు.మంగళవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్నగౌడ్ మాట్లాడుతూ ఈ సర్వేలో గత 2014 సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతంగా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదిరించటం పట్ల దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీల సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నించారు.మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందా,ఈ సంఖ్యని తగ్గించి రిజర్వేషన్లు కుదించి అగ్రకులాల సంఖ్యను ఎక్కువ చూయించి రిజర్వేషన్లు బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రస్తుతం నడుస్తున్నది ప్రజా పాలన కాదని రెడ్డిపాలనని అగ్రకుల పాలనని మొత్తం రెడ్లతో అసెంబ్లీ మండల నిండిపోయిందని బేసిలకి స్థానం లేదని విమర్శించడం జరిగింది.

## అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నిఘాను పెంచాలని ఇన్‌స్పెక్టర్‌కు వినతి



మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పోలీసు నిఘాను పెంచాలని నార్సింగి ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నేతలు.

**నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పోలీసు నిఘాను మరింత పెంచాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ నేతృత్వంలో మంగళవారం నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ తరుచూ ఈ ప్రాంతంలో స్నాచింగ్‌లు జరుగుతున్నాయని, గంజాయి ఆకతాయిల వికృత చేష్టలు పెరిగిపోయాయని, వీటిని అదుపు చేసేందుకు పోలీసు పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని ఇన్‌స్పెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరామన్నారు. వేగంగా మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధి చెందడం వలన ఎవరు ఎలాంటి వారో గుర్తించడానికి వీలు లేకుండా పోతుందన్నారు. పోలీసుల పెట్రోలింగ్ పెరిగితే నేరాలు చేసే వారు కొంత వెనక్కి తగ్గుతారన్న ఆశతో ఈ వినతిపత్రంను ఇవ్వడం జరుగుతుందని జితేందర్ పేర్కొన్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతీ పౌరుడూ ఓ పోలీసేనని తెలిపాడు. మన చుట్టూ ఏమైన అనుమానాస్పద వస్తువులు, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100.కు గాని స్థానిక పోలీసు స్టేషన్‌కు గాని ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. రూ.50.లక్షల నుంచి రూ.5.కోట్లను పెట్టి భారీ భవనాలు కొంటున్న ప్రజలు భద్రత కోసం కేవలం 25.వేలు వెచ్చించడానికి వెనుకడుగు వేయడం విచారకరమన్నారు. ప్రతీ ఇంటి వద్ద, వీధిలో, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు చేసే దొంగలు పట్టుబడుతామని నేరాలు చేసేందుకు జంకుతారన్నారు. ఒకవేళ ధైర్యం చేసి నేరాలు చేసినా వెంటనే సీసీ ఫుటేజీల ఆధారంగా నేరగాళ్లను పట్టుకొని కఠిన శిక్షలు పడేలా మేము వ్యవహరిస్తామని ఇన్‌స్పెక్టర్ భరోసా కల్పించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కిరణ్, సతీష్, హాజీ, పురుషోత్తం, రమేష్, శ్రవణ్, అఖిల్, శరత్, మహేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేర చరితులతో సుపరిపాలన సాధ్యం కాదు : ప్రొ.డా.మోహన్‌రావు



విద్యార్థులతో డా. మోహన్‌రావు, ప్రొఫెసర్లు

**తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య విజయానికి సుపరిపాలన అనే అంశంపై మంగళవారం ఒక రోజు సదస్సు నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ హెడ్ డా. రజిని స్వాగతోపన్యాసం చేసిన అనంతరం మాట్లాడుతూ భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటు పడాలన్నారు. అనంతరం ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ చైర్మన్, ఆచార్య డా. పీ.మెహన్‌రావు మాట్లాడుతూ సుపరిపాలనకు సంభందించిన అంశాలను మన పురాణాలైన రామాయణ, మహాభారతం, కౌటిల్యుని అర్థశాస్త్రంలో వివరించారని చెప్పారు. సుపరిపాలనకు తోడ్పడే సమాచార హక్కు ప్రధాన కమీషనర్ల, ఇతర కమీషనర్ల నియామకాలు జరుగడంలేదు. దీని ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాచార హక్కును నిర్వీర్యం అవుతున్నాయని చెప్పారు. నేర చరిత కల్గిన రాజకీయ నాయకులతో సుపరిపాలన ఎన్నటికి సాధ్యం కాదన్నారు. ఓటర్లందరు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మంచి వారిని ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు అధికారాలను బదిలీ చేసి అధికార వికేంద్రకరణకు తోడ్పడాలన్నారు. శాసన సభలల్లో ప్రజల సమస్యలపై సకారాత్మక చర్చలు జరుగాలన్నారు.అవినీతి రహిత పాలనతోనే సుపరిపాలన సాధ్యం అన్నారు. అనంతరం పలువురు విద్యార్థుల అడిగిన ప్రశ్నలకు డా. మోహన్‌రావు సమాదానాలు చెప్పారు. ఈ సందర్భంగా డా. మాదవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ అత్యుత్సాహం

**-పూజాసామాగ్రి షాపు తొలగించే యత్నం**

**-ఎఇని అడ్డుకున్న భక్తులు,స్థానికంగా ఉద్రిక్తత**

**సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఆలయం పక్కన భక్తుల సౌకర్యంకోసం ఏర్పాటు చేసిన పూజా సామాగ్రి షాపును జెసిబితో తొలగించేందుకు యత్నించిన ఇరిగేషన్ శాఖ అధికారులను మియాపూర్ ఖాళీమాత ఆలయ భక్తులు అడ్డుకున్నారు. మియాపూర్ నీల్‌కుంట ఎఫ్‌టిఎల్‌లో పూజా సామాగ్రి దుకాణాన్ని కొనసాగించేది లేదని నార్త్‌ట్యాంక్ డివిజన్ శేరిలింగంపల్లి ఇరిగేషన్‌శాఖ ఎఇ పావని మంగళవారం ఉదయం జెసిబితోపాటు జిహెచ్ఎంసి ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యానుతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. పూజాసామాగ్రి ఉండగానే రేకుల దుకాణాన్ని ధ్వంసం చేస్తుండగా అప్రమత్తమైన భక్తులు పూజా సమాగ్రి దుకాణాన్ని తొలగిస్తే ఎలా అంటూ అధికారిణి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణాన్ని తొలగించనిదే ఇక్కడినుంచి కదిలేది లేదంటూ సదరు అధికారిణి వెనక్కి తగ్గకపోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరకు దుకాణాన్ని తొలగించేందుకు సదరు అధికారిణి రెండు రోజులు గడువు ఇవ్వడంతో పరిస్థితి సర్దుమనిగింది. ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మియాపూర్ బస్‌డిపో పక్కనేవున్న నీల్‌కుంట పక్కన ఐడిఎ బొల్లారం రోడ్డును ఆనుకొని కాళికామాత, పంచముఖ ఆంజనేయస్వామి, దుర్గామాత, శనైశ్చర స్వామి పురాతన ఆలయయాలతోపాటు వందలాది నాగదేవత విగ్రహాలు ఎన్నో దశాబ్దాల కాలంగా కొలువైవున్నాయి. స్థానికులతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఇక్కడ ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా మంగళ, శుక్రవారాల్లో ఈ ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కాగా ఈనెల 2వ తేదీ ఆదివారం శేరిలింగంపల్లి ఇరిగేషన్‌శాఖ ఎఇ పావని గుడివద్దకు చెరుకొని గుడి వెనకాల ఉన్న నీల్‌కుంట ఎఫ్‌టిఎల్ పరిధిలో పూజా సామాగ్రి షాపు ఉన్నదని, సదరు షాపును వెంటనే తొలగించాలని ఆలయ కమిటీని ఆదేశించారు. కాగా సదరు షాపును తొలగిస్తే భక్తులకు పూజా సామాగ్రి కొనుక్కునే అవకాశం లేకుండాపోతుందని ఆలయ కమిటీ సదరు అధికారిణికి తెలిపారు. అవన్నీ తమకు చెప్పొద్దని రెండు రోజుల్లో షాపును తొలగించకపోతే తామే తొలగిస్తామని హెచ్చరించి వెళ్లారు. తాను చెప్పినట్లుగానే సదరు అధికారిణి మంగళవారం ఉదయమే జెసిబితోపాటు జిహెచ్ఎంసి ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యానుతోపాటు మందీమార్బలంతో ఘటనాస్థలానికి చేరుకొని పూజా సమాగ్రి ఉండగానే జెసిబితో దుకాణాన్ని పాక్షికంగా ధ్వంసంచేశారు. దీంతో అక్కడేవున్న భక్తులు అప్రమత్తమై జెసిబిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకొని ఘటనాస్థలానికి చేరుకున్న ఆలయకమిటీ చైర్మన్ వినయ్‌ముదిరాజ్ ఆలయానికి చెందిన పూజా దుకాణంపై అధికారుల దౌర్జన్యమేంటని ప్రశ్నించారు. ఇప్పటికే నీల్‌కుంటలో వ్యాపార సముదాయాలతోపాటు ఇతరులు పెద్ద ఎత్తున మట్టిని నింపినా పట్టించుకోని అధికారులు ఆలయం పక్కన కేవలం సమిధలు, నిమ్మకాయలు పెట్టుకునేందుకు ఏర్పాటుచేసిన చిన్న రేకుల దుకాణాన్ని ఏర్పాటు చేస్తే అధికారులు పెద్ద ఎత్తున తమ సిబ్బందితో హంగామా చేసి దాన్ని తొలగించేందుకు యత్నించడం అన్యాయమన్నారు. అక్కడున్న ఆలయాలన్నింటికీ అదొక్కడే దుకాణముందని, దాన్ని సైతం అధికారులు ధ్వసం చేయడం అమానుషమన్నారు. సదరు దుకాణం సైతం రోడ్డు పక్కన ఉందని చెరువుతో దుకాణానికి సంబంధం లేదన్నారు. శేరిలింగంపల్లిలోని పలు చెరువుల్లో భారీ భవంతులు వెలిసినా పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు బాత్‌రూమ్‌కంటే చిన్నదిగావున్న పూజాసామాగ్రి షాపును ధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. దీంతో దుకాణాన్ని తొలగించేందుకు రెండు రోజులు గడువు ఇచ్చిన అధికారిణి తన సిబ్బంధితో అక్కడినుంచి వెళ్లిపోయారు.

## భక్తిశ్రద్ధలతో హనుమత్ కార్యసిద్ధి హోమం



హనుమత్ కార్యసిద్ధి హోమం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

వివేక్‌నగర్ శ్రీ ఆంజనే యస్వామి దేవాలయంలో మంగళవారం పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థులు కార్యసిద్ధి కై శ్రీ హనుమత్ కార్యసిద్ధి హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్నవారందరికి తీర్థప్రసాదా లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కమిటీ సభ్యులు జి.పద్మావతి, నిర్మల, ఎం.రామకృష్ణ, హరీష్, శ్యామ్‌కుమార్, సీతారాణి, లక్ష్మీనారాయణరావు, సుబ్బారావు, బాలకుమార్, లోక్‌నాథ్, వెంకటరావు, గణేష్, రామకోటేశ్వరరావు, మోహన్‌రావవు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

## విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం

**- ప్రిన్సిపాల్ దిలీప్ రెడ్డి**



ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ దిలీప్ రెడ్డి తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని శ్రీ సాయి డిగ్రీ, పిజీ కళాశాల ప్రిన్సిపల్ దిలీప్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ లోని శ్రీ శ్రీ సాయి డిగ్రీ, పిజీ కళాశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్నింట్లో మేమున్నామని తెలియజేస్తూ అద్భుతమైన వంటకాలు తయారుచేసి చదువుతోపాటు పలు అంశాలలో ముందు ఉన్నామని తెలియజేశారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంతో, ఆధునాతన పద్ధతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నామని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు వంటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసచార్యులు, వెంకటేశ్వర్లు, శోభారాణి, షర్మిల, సుష్మ, మమత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా మాల సంఘాల నాయకులు అరెస్టు



**వనస్థలిపురం. ఫిబ్రవరి. 4.ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీ లో కేబినెట్ సబ్ కమిటీ చర్చిస్తున్న సందర్భంగా మాల సంఘాల రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు చేపూరి శంకర్ (ఎస్సిఆర్పిఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగం శివశంకర్ గంగం రాజు ముందస్తుగా హౌస్ అరెస్టు చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్టు అనంతరం చేపూరి శంకర్ మాట్లాడుతూ.... అన్నదమ్ములవలే కలిసి ఉన్న మేము మమ్ములను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి కావున ఈ పనులు ఈ దయచేసి మానుకొని ప్రజలఅభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రఘుపతి కానిస్టేబుల్ జనార్ధన్ హోంగార్డ్ నరేష్ డ్రైవర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**తుర్కయంజాల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** బిజెపి పిలుపు మేరకు తుర్కయంజాల్ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ హాజరై బిజెపి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. బోస్ పల్లి ప్రతాప్ వారు మంగళవారం మాట్లాడుతూ ... ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించడం వలన మధ్యతరగతి కుటుంబాలకి చేకూర్చుతుందని హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ లిమిట్ 3 లక్షల నుంచి 5 లక్షలు చేయడం ఏ పుచ్చుకాతి లేకుండా రైతులకు ఐదు లక్షలు ఇవ్వడం అనేది హర్షనీయమైన విషయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్ , కొత్త రామ్ రెడ్డి , తుల్లా నరసింహ గౌడ్, అర్జున్ గౌడ్, పలుసా శ్రవణ్ , బాలకృష్ణ గౌడ్, బిక్షపతి , కొంతం బల్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, విశాల్ , సూరి, కొమ్మం శివ, తదితరులు పాల్గొన్నారు.

## పివిఎన్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజిగిరి ఫిబ్రవరి4 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పివిఎన్ కాలనీలో నాలా డీ సిల్టింగ్ పనులను కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఇంటి పోలును ప్రక్కకు జరపాలని స్థానికులు కోరారు.ఎలక్ట్రికల్ లైన్ మాన్ ని పిలిపించి పోలు పక్కకు షిఫ్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రెడ్యానాయక్ స్థానికులు పద్మారావు ఎస్వీ రెడ్డి రఘు కిషోర్ పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న సిఎంకి కృతజ్ఞతలు

**-చిట్టుపాక ప్రభాకర్ మాదిగ**



డప్పులు వాయిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్న చిట్టుపాక ప్రభాకర్ మాదిగ తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ పేర్కొన్నారు. నగరంలోని గాంధీభవన్ లో చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి డప్పులు వాయిస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా మాదిగల కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు, న్యాయవాది మల్లన్న పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : సబితా ఇంద్రారెడ్డి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి ప్రసంగిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాలకవర్గాల పదవీ కాలం ముగిసినా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా వాటిని రేవంత్ సర్కార్ నీరుగారుస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో సర్పంచ్‌లు పదవీ కాలం ముగిసి దాదాపు సంవత్సరం కావొస్తున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు ఉండాలనీ తద్వారా ప్రజలకు సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఉంటే స్థానిక సమస్యలను వారు సత్వరమే పరిష్కరించగలుగుతారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. పాలకవర్గాల పదవీ కాలాలు ముగిసిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలను కూడా త్వరలో జరపాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, మాజీ మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల పద్మ అంజయ్య, బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లార్స్ బీరప్ప, సిద్దాల లావణ్య బీరప్ప, ఎనుగు అనిల్ యాదవ్, ఉయ్యాల నవీన్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్ నాయక్, సిరూర్ బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిద్దాల భరత్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



అధికారులతో కలిసి సీసీరోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నానని ఈక్రమంలో దశలవారిగా అభివృద్ధి పనులను పూర్తిచేస్తు సమస్యలను పరిష్కరిస్తున్నానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సూర్యనగర్‌లో కొనసాగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీ చివరి ప్రాంతమైన హయత్ నగర్ డివిజన్ దినదినాభివృద్ధి చెందుతోందని, కొత్తకాలనీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. సూర్యనగర్ నుంచి పద్మాలయకాలనీ, పరమేశ్వరాకాలనీ, బ్లడ్‌బ్యాంక్‌కాలనీ, సూర్యనగర్ కాలనీ-1,2,3లకు ప్రధాన మైన దారి గతంలో గుంతలు, బురదమయంగా మారుతోందని కాలనీవాసులు ఫిర్యాదు చేయగా... దానిని సీసీగా మార్చామన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేసా _మని వివరించారు. కార్యక్రమంలో డీఈఈ దామోదర్, ఏఈ హేమునాయక్, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు,ఉద్యోగులకు మేలు చేసే విధంగా కేంద్ర బడ్జెట్



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్



నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అరుణా సురేందర్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే విధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. తెన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నందున హర్షం వ్యక్తం చేస్తూ బడంగ్‌పేట్ కార్పొరేషన్ 1, 2 బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటానికి క్షీరాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిపిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల ప్రధాని మోడీ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నడికుడ యాదగిరి, తర్రె మల్లేష్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, చిత్రం శ్రీనివాస్, రేసు నర్సింహారెడ్డి, కొంతం ప్రకాశ్‌రెడ్డి, పాలుబాయి లక్ష్మనన్, రావుల మల్లేష్ తదితరులతో పాటు మహిళా నాయకురాళ్లు బాలమణి, పద్మ పాల్గొన్నారు.

**నాగోల్ చౌరస్తాలో...**

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ బడ్జెట్ రూపకల్పన చేశారని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తా వద్ద మంగళవారం వికసిత భారత్ బడ్జెట్ 2025 - 2026 వివిధ చట్టాల్లోని లొసుగులు తొలగించి అక్రమార్కుల ఆట కట్టించి కొత్త చట్టం తీసుకువచ్చిన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఆమె పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవికసిత భారత్ బడ్జెట్ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని, అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా మోదీ నాయకత్వంలో రూపొందించిన డ్రీమ్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పంగ శ్యామ్ కుమార్, బద్దం బాలకృష్ణ గౌడ్, సిద్దల ఐలయ్య, పాల్వాయి సంజీవ రెడ్డి, చంద్ర శేఖర్ గుప్త, చంద్ర శేఖర్ రావు, నరేష్ గౌడ్, శివకుమార్, సురేష్, కొప్పెర శ్యామల, కేశిరెడ్డి పద్మ రెడ్డి, లయ కాలం శెట్టి, గీత రెడ్డి,సరస్వతి మమత తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న తీరు మార్చుకో..

**-డిజిపికి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నాయకులు**



డిజిపికి ఫిర్యాదు చేసి వస్తున్న బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రాజకీయ పబ్బం కోసం సమాజంలో కులాల మధ్యన కుంపటి రాజేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరు మార్చుకోవాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం జరిగిన బీసీల సభలో ఎమ్మెల్సీ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీజీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసి తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పబ్బం కోసం కులాల మధ్యన కుంపటి రాజేయడం నవీన్ కుమార్ కు పరిపాటిగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలలో కులమతాలకతీతంగా, అన్నదమ్ములుగా కలిసి ఉండడం సర్వసాధారణమని, ఎన్నికల కోసం ఒక వర్గాన్ని కించపరుస్తూ అనుచితంగా మాట్లాడడం సమంజసమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కులస్తుల సహనాన్ని పరీక్షించ వద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో రెడ్డి కులస్తులు అందరి క్షేమం కోరుకుంటారని అన్నారు. ఇప్పటికైనా తీన్మార్ మల్ల న్న తన తీరును మార్చుకొని రెడ్డి కులస్తులపై చేసిన అను చిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బద్దూరి డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో పలువురు జేఏసీ నాయ కులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ వాహన సేవ



సూర్యప్రభ వాహన సేవలో దేవాలయం సభ్యులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రథసప్తమి పురస్కరించుకొని వందలాది మంది భక్తుల ఆధ్వర్యంలో సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్.కె.పురం డివిజన్ వాసవి కాలనీలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో మంగళవారం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమం దేవాలయం పురవీధుల్లో నిర్వహించారు. ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయను డి భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటూ భక్తులు వాహన సేవతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు అయితే అంజయ్య గుప్తా, శ్రీనివాస్ గుప్త, తదితరులు పాల్గొన్నారు

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : పారిజాత



నాయీ బ్రాహ్మణుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని బడంగ్‌పేట్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మీర్‌పేట్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పారిజాత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ నాయకులు కామోజీ తిరుపతయ్య, కె.రవీందర్ తదితరులతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు జెల్ల రమేష్‌గౌడ్, గిరి ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రధాన మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రధాని మోది చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజేపీ నాయకులు

**తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** సామాన్య ప్రజలకు ఉపయోగ పడేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం ప్రదాని నరేంద్ర మోది చిత్రపటానికి లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉందని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అద్యక్షులు భరత్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ బిజెపి అద్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్, నాయకులు పోచయ్య యాదవ్, సుక్క గణేష్ ముదిరాజ్, వీరన్న, చరణ్, సుబ్బారావు, బిక్షపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : బట్టు దాస్ రావు



డప్పులు వాయిస్తున్న బట్టు దాస్ రావు, మైలపాక రామచందర్ తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం నగరంలో ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బట్టు దాస్ రావు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన నగరంలో నిర్వహించనున్న వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా మలక్ పేట నియోజకవర్గం మూసారంబాగ్ డివిజన్ శాలివాహన నగర్ లో బట్టు దాస్ రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి డప్పులు వాయిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఎస్సీ వర్గీకరణ కార్యక్రమాన్ని చేపట్టి తమ న్యాయపరమైన డిమాండును నెరవేర్చాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలపాక రామచందర్ రావు, గంటా సుదర్శన్, బకరం యాదగిరి, తలకోట్ల రమేష్, బట్టు రామకృష్ణ, దేవులపల్లి వెంకన్న, సూరారం జలంధర్, జగదీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సమాజానికి దగ్గరగా తీర్చిదిద్దాలి

**- చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి**



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 4 ,ప్రభాతవార్త:** విద్యార్థులను సమాజానికి దగ్గరగా తీర్చిదిద్దాలని నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మూసారంబాగ్ లోని నోబుల్ డిగ్రీ కళాశాలలో ఎఫ్ డీ పి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్త రాజేష్ పేర్రాడ్ వియుసిఏ ప్రపంచం అనే సందేశంతో ఆధునిక బోధనా పద్ధతులలో సాంకేతికత, సమయపాలన, శ్రద్ధ, దీక్ష తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలతో ఆధునిక పద్ధతిలో అధ్యాపకులు మరింత చక్కగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తారని తెలిపారు. విద్యార్థులు సమాజంలో చక్కటి పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ విటల్ పార్థసారధి మాట్లాడుతూ విద్య, పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి పరచడానికి ఎఫ్ డీ పి కార్యక్రమం సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోబుల్ కళాశాల, నవ్య జూనియర్ కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్దూం ఆశయ సాధనకు యువత కృషి చేయాలి



మగ్దూంకి నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధపోరాట యోధుడు, కార్మిక హక్కుల కోసం పోరాడిన మగ్దూం మొహియుద్దీన్‌ను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి అన్నారు. మగ్దూం 17వ జయంతిని పురస్కరించుకుని సీపీఐ హయత్‌నగర్ మండల సమితి కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ... మగ్దూం తన కవిత్వం విప్లవోద్యమానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సామాజిక న్యాయంకోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. నేటియువత ఆయన భావజాలాన్ని అనుసరించి ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సామిడి శేఖర్‌రెడ్డి, బాతరాజు నర్సింహ, బొంగు అరుణ్‌కుమార్‌గౌడ్, మర్రిశోభన్, వంశీవర్ధన్‌రెడ్డి, రమావత్ సక్రునాయక్ పాల్గొన్నారు.

# దేవాలయాల్లో రథ సప్తమి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు

**సైదాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రథ సప్తమి సందర్భంగా సంతోష్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

**- కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి**



సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ప్రియదర్శిని పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. హెచ్‌ఎండిఏ ఎఇ రంజిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం పార్కులో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పార్కులో పిల్లల ఆట పరికరాలు కొత్తవి ఏర్పాటు చేస్తామని, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామని, పచ్చదనం సంబంధిత సమస్యలు పరిష్కరిస్తామని, కొత్తగా టాయిలెట్స్ నిర్మాణం చేపడుతామని, మ్యాన్‌హోల్స్‌కు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు. నూతనంగా సిసి కెమరాలు ఏర్పాటు చేస్తామని, మరింత భద్రత కోసం ప్రస్తుతం ఉన్న రెయిలింగ్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ సింగ్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్, నరేందర్ పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఘనంగా సరస్వతిదేవి నిమజ్జనోత్సవం



రామంతాపూర్‌లో సరస్వతిదేవిని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ సమితి నేతలు

**ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రామంతాపూర్ చిన్న చెరువు మైదానంలో సోమవారం సరస్వతి పూజ సమితి ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతిదేవి అమ్మవారి నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన పూజ కార్యక్రమాల్లో మొదటి రోజు సరస్వతిపూజ, అక్షరభాస్యసం, నిరాల జయంతి, అన్నదానం నిర్వహించారు. మంగళవారం శ్రీ సరస్వతిదేవిని చిన్న చెరువు మైదానం నుంచి భారీ ఊరేగింపుతో ర్యాలీగా నిమజ్జనోత్సవానికి తరలించారు. ఏదులబాద్‌లోని చెరువులో అమ్మవారిని నిమజ్జనం చేస్తున్నామని నిర్వహకులు తెలిపారు. సరస్వతి పూజ సమితి నేతలు సురేష్‌సింగ్, రాంప్రకాష్‌గుప్త, భగవాన్‌సింగ్, సునీల్‌కుమార్, కమలేష్‌పాండే, అజయ్‌శర్మ, మంజునాథ్‌గుప్త, రాజు, ధర్మేందర్, సంతోష్‌గుప్త, సన్నీ సింగ్, పవన్‌రాజు, రాయ్ తదితరుల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి పూజ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిచినట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు పూజ సమితి నేతలు పాల్గొన్నారు.

## రాతప్రతులపై పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న

**ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం ఆధ్వర్యంలో మంగళవారం రాతప్రతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గంధ్రాలయాల చైర్మన్ ప్రొ.ఎం.డి.రియాజ్, హెచ్‌పిఎస్ విభాగాధిపతి ప్రమీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసంరద్భంగా జరిగిన సదస్సులో ప్రాచీన వ్రాతప్రతులైన వివిధ రకాల వస్తువులపై పూర్వం రాసిన ప్రతుల ద్వారా సమాచారాన్ని సంస్థ సంచాలకులు డా.పాలేపు సుబ్బారావు వివరించారు. తాళ్లపత్రాలు, పేపర్ పత్రాలు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. సంస్థ చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి పనులను వవరించారు. ఈ సందర్భంగా ప్రొ. ఎం.డి.రియాజ్ మాట్లాడుతూ రాతప్రతులపై తెలుగుబాషపై మక్కువ కలిగేలా విద్యార్థులకు వివిధ అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డిడిఒ అరుణ, తెలుగు పరిశోధకురాలు వాసంతి, ఉర్దూ, అరబిక్, పర్షియన్ సహాయ పరిశోధకురాలు తన్వీర్ పాతిమా, సంస్కృత సహాయ పరిశోధకులు డా.ఎం.డి.అబ్దుల్ గని, తెలుగు స్కాలర్ మెట్టు వెంకటనారాయణ, మెంబర్ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉప్పల్ విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినికి సర్టిఫికేట్ ప్రధానం చేస్తున్న సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్‌రావు తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల్లో ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న పి.ప్రనూష వంద మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా యువజన అధికారి ఐజయ్య, ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్‌రావు చేతుల మీదుగా బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, క్రీడా సమన్వయకర్త డా.జి.తిరుపతయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాద్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అద్యక్షుడిని సన్మనించిన బిజెపి నేతలు



సికింద్రాబాద్ మహంకాళి జిల్లా నూతన అద్యక్షుడిని సన్మానిస్తున్న వీరన్న

తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన భరత్ గౌడ్ ను మంగళవారం బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న తార్నాక డివిజన్‌లో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, చరణ్ రాజ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్, నాయకులు వేణు యాదవ్, వెంకటేష్ గౌడ్,గణేష్ ముదిరాజ్ ,సుబ్బారావు బిజెపి నాయకులు పాల్గొన్నారు.